

## అంతుచిక్కని వ్యాధితో అవయవాలు పాడై
# చిన్నారి మృతి

లక్షలు ఖర్చు చేసిన దక్కని ప్రాణం


సుద్దాలలో విషాదం

మిగతా 7లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 31-7-2025 పేజీలు : 10

# డీసీసీ అధ్యక్షుడెవరు?

- కాంగ్రెస్‌లో పదవుల పండగ




కరీంనగర్)
కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. వారం రోజుల్లోగా రాష్ట్రంలోని కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్ పోస్టుల భర్తీతోపాటు ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. దీనికోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు పేర్ల చొప్పున పార్టీ నాయకత్వం సేకరించి వారిని ఆయా పదవుల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. వారం రోజుల్లో పార్టీ గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడెవరవుతారన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీసీసీ అధ్యక్షులను ప్రస్తుతం మార్చాలా లేక స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత మార్చాలా అన్న విషయంలో నాయకత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుల్లో పలువురు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వారు నియోజకవర్గాల్లో ఎక్కువ పర్యటిస్తూ ఎమ్మెల్యేగా తమ విధులు నిర్వహించే క్రమంలో పార్టీ పని ముందుకు సాగడం లేదనే అభిప్రాయంతో అధ్యక్షులను మార్చాలని నిర్ణయించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ తర్వాత మూడేళ్లలోగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని అధిష్ఠానం భావిస్తోంది.



## రేషన్ కార్డుల జారీ
# నిరంతర ప్రక్రియ

- అర్హులందరికీ కార్డులు అందిస్తాం
- కలెక్టర్ పమేలా సత్పతి

మిగతా 3లో...

## పిల్లల ఎదుగుదలను రెగ్యులర్
# మానిటరింగ్ చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి
- ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం అందేలా చర్యలు
- పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి
- సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై-30:
జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలని అన్నారు.

మిగతా 2లో...



## ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై-30:-** ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు.జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా.. స్కూల్ యాజమాన్యందే బాధ్యత

**ప్రతి స్కూల్ బస్సులోను తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను అమర్చాలి**

**పాఠశాలల, కళాశాల బస్ ల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : పెద్దపల్లి డీసీపీ కరుణాకర్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**
డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా.. స్కూల్ యాజమాన్యందే బాధ్యత అనిపెద్దపల్లి డీసీపీ కరుణాకర్ హెచ్చరించారు. బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్,కళాశాల యజమానులకు బస్ డ్రైవర్లకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని అడ్డగుంట పల్లి లోని ఆద్య బంకెట్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికిక పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరై పలు ఆదేశాలు, సూచనలు చేశారు. స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు. బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్ఫోన్లు ఉపయోగించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్ లలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని డీసీపీ పేర్కొన్నారు.స్కూల్ బస్సు డ్రైవర్ లకు పోలీస్ వారి తరుపున ఈ క్రింది విధంగా ముఖ్యమైన సూచనలు చేశారు పిల్లల భద్రత కోసం మీరు ట్రాఫిక్ నియమాలను పాటించాలి, విద్యార్థులను ఎక్కించేటప్పుడు మరియు దించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి మరియు బస్సును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి.ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించండి.విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు జాగ్రత్త వహించండి. బస్ పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయం గా ఏర్పాటు చేయాలి. బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయండి. టైర్లు, బ్రేక్లు మరియు ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించండి. ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యం కు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోండి.

విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించండి. బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పండి. ?విద్యార్థులు మీ బస్సులో సురక్షితంగా ప్రయాణించేందుకు మీరు బాధ్యత వహించాలి అనే విషయం గుర్తుంచుకోండి.మొదటగా ప్రథమ చికిత్స కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచండి. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉందని ఉంచుకోవాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండండి. సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించండి. విద్యార్థులతో ఓపిక, సహనం గా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండండి.

పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించండి. మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోండి. బస్సులో భద్రత యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఎప్పటికప్పుడు గుర్తు చేయండి, అవగాహన కల్పించండి.ఈ సూచనలను అనుసరించడం ద్వారా, మీరు పాఠశాల బస్సును సురక్షితంగా నడపగలరు మరియు విద్యార్థుల రక్షణ, భద్రత సురక్షితంగా ఉంటుంది.స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం మత్తులో స్కూల్ బస్సులు నడిపినట్లు గుర్తిస్తే అలాంటి వారిపై ఎట్టి పరిస్థితుల ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సీఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్సై వెంకటేష్ కమాన్పూర్ ఎస్సై ప్రసాద్ రామగిరి ఎస్సై శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్ ముత్తారం ఎస్సై నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్ ,డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి**

**- ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం అందేలా చర్యలు**

**- పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి - సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై-30:**
జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ), మామ్ (ఎత్తు తక్కువ) పిల్లలను గుర్తించాలని అన్నారు. ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100% ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్ , గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని , లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు. గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### అర్హులందరికీ కార్డులు అందిస్తాం-కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, జూలై 30, (ప్రజాజ్యోతి) :** రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులందరికీ కార్డులు అందిస్తామని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం చొప్పదండిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో కలెక్టర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లిసత్యం తోకలిసి హాజరు అయ్యారు ఈ. సందర్భంగా. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకునేందుకు రేషన్ కార్డు కీలకమన్నారు. జిల్లావ్యాప్తంగా 78 వేలకు పైగా నూతన రేషన్ కార్డులు, చొప్పదండి నియోజకవర్గం నాలుగు వేల కార్డులను అందిస్తున్నామని ఉన్నారు. రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు అందిస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.గత ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులను ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 నెలల కాలంలో 60,000 ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 లక్షల బీమా చేస్తుందన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాబోతుందని.. గంగాధర లో డిగ్రీ కాలేజ్, రామడుగులో అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.వచ్చే పంట కల్లా గ్రావిటీ కాల్వల పనులు పూర్తి చేసి నియోజకవర్గాన్ని కోనసీమ మాదిరి తీర్చిదిద్దుతామన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని.. తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని వివరించారు.కార్యాలయానికే పరిమితం కాకుండా నిరంతరం స్కూళ్లు, హాస్టళ్ళు, అంగన్వాడి కేంద్రాలను సందర్శిస్తూ.. విద్యార్థులకు ఇబ్బంది రాకుండా చూస్తున్నందుకు కలెక్టర్ ను అభినందించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, పలువురికి కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించాలి

### పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

### కలెక్టర్ పమేల సత్పతి



**చొప్పదండి, జూలై 30(ప్రజా జ్యోతి):** పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ ను సందర్శించారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ తరగతి గదులు పరిసరాలు పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యపరమైన జాగ్రత్తలు ప్రతి విద్యార్థి పాటించాలని అన్నారు. **ఎలక్ట్రానిక్ పరికరాలు మీ వద్ద ఉంచుకోవద్దు** :పాఠశాలలో వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను ఇతర వస్తువులను వెంటనే డి ఈ ఓ కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. ఆవరణలోని గదిలో వృధాగా పలు పరికరాలు, వస్తువులు ఉండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు శుభ్రం చేయించి నీటి కనెక్షన్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పాఠశాలతో పాటు ఆవరణలో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అన్ని గదులను వినియోగం లోకి తీసుకురావాలన్నారు. రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ పాటించాలన్నారు. మండలంలోని పాఠశాలలను పర్యవేక్షించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంఈఓ మోహన్ ను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం అక్కడే జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ భాష ఉపాధ్యాయుల సమావేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీష్ ,హిందీ భాషల్లో నైపుణ్యాలు నేర్చుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోహన్, తాహసిల్దార్ నవీన్ తదితరులున్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**కరీంనగర్ క్రైం,జూలై 30 ,ప్రజాజ్యోతి:**పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు కనిపెట్టి బుధవారం బాధితునికి అప్పగించారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గోధాంగడ్డ కి చెందిన బోయిని రాజేష్ అనే వ్యక్తి జనవరిలోతన సెల్ ఫోన్ ను మొగ్ధంపూర్ గ్రామంలో పోగొట్టుకుని రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు,ఫిర్యాదు సేకరించిన పోలీసులు సిఈఐఆర్ టెక్నాలజీతో నిజామాబాద్ లో ఫోనుని కనుగొని బాధితునికి అప్పగించినట్లు తెలిపారు,ఫోన్ ను ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజ ని సీఐ అభినందించారు.



## విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి

### పాఠశాలల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, జూలై 30,(ప్రజాజ్యోతి):**ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.బుధవారం చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఒకే ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ తో పాటు తరగతి గదులు కలియ తిరుగుతూ పరిసరాలు పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు మీ వద్ద ఉంచుకోవద్దుపాఠశాలలో వృధాగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను, ఇతర వస్తువులను వెంటనే డీఈఓ కార్యాలయానికి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆవరణలోని ఓ గదిలో వృథాగా పలు పరికరాలు, వస్తువులు ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిసరాలు శుభ్రం చేయించి నీటి కనెక్షన్ ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. పాఠశాలతో పాటు ఆవరణలో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలన్నారు.రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ పాటించాలన్నారు. మండలంలోని పాఠశాలలను పర్యవేక్షించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంఈఓ మోహన్ ను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.అనంతరం అక్కడే జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ భాష ఉపాధ్యాయుల సమావేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని.. సూచించారు.విద్యార్థులు ఇంగ్లీష్, హిందీ భాషల్లో నైపుణ్యాలు నేర్చుకునేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మోహన్, తహసీల్దార్ నవీన్, తదితరులున్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న

### డ్రైవర్,యజమాని పై కేసు నమోదు

**తంగళ్ళపల్లి ,జూలై 30 (ప్రజా జ్యోతి):**అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న డ్రైవర్ తో పాటు యజమానిపై కేసు నమోదు చేసినట్లు తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం ఎస్సై తన సిబ్బందితో కలిసి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో గ్రామ శివారులో ఒక ఇసుక ట్రాక్టర్ %+ 23 ు 0702, ు+ 23 ు% 0705 నంబర్ గల ట్రాలీ ఎదురుగా వచ్చిందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ ను ఇసుక రవాణాకు సంబంధించిన పరిమిషన్ పేపర్స్ అడగగా, ఇందిరానగర్ కు చెందిన డ్రైవర్ సరుగు సాగర్ వద్ద ఎలాంటి ఇసుక రవాణాకు సంబంధించిన పర్మిషన్ పేపర్స్ లేకపోవడంతో ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అందజేసిన బానోతు నరేష్, ఇస్లావత్ రాజు

### అభినందించిన ప్రధానోపాధ్యాయులు

కోనరావుపేట:జూలై.30(ప్రజా జ్యోతి): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిమ్మపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రామానికి చెందిన బానోతు నరేష్ ఎల్ ఐ వి ఇ స్టేట్ ఇంచార్జి, ఇస్లావత్ రాజు జిల్లా మీడియా ఇంచార్జి పాఠశాలకు ప్రముఖ స్వాతంత్ర సమయోధుల యొక్క పది చిత్రాలను పాఠశాలకు అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ప్రగతికి ఇలాంటి తోడ్పాటు ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల అవసరాలు తీర్చడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పలు విషయాలలో గ్రామస్తులు సహకరించడం చాలా ఆనందకరమైన విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఖని లో కొనసాగుతున్న వంద రోజుల కార్యాచరణ



గోదావరిఖని , జులై 30(ప్రజా జ్యోతి) : పర్యావరణ పరిరక్షణ,పరిసరాల పరిశుభ్రత ధ్యేయంగా నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతానికి తమ పూర్తి సహకారం అందిస్తామని పలువురు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది బుధవారంగోదావరిఖని సప్తగిరి కాలనీలోని జ్యోతిభా పూలే బి సి బాలుర పాఠశాల పాఠశాలను సందర్శించారు.100 ఆకారంలో ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారు.వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అశోక్ నగర్,గాంధీ నగర్ లలో మురుగు నీటి కాలువల్లో పూడిక తొలగించారు.సెవెన్ ఎల్ ఇ పి కాలనీ రైల్వే లైన్,ఇందిరా నగర్ రోడ్డులో పిచ్చి చెట్లను తొలగించారు.మాతంగి కాలనీలో మొక్కలు నాటారు.వివిధ చోట్ల మంచి నీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించారు.శిథిలభవనాలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు.ఆస్తి పన్ను సరి చేయడానికి క్షేత్ర స్థాయిలో తిరుగుతూ భవనాల ప్రస్తుత కొలతలు నమోదు చేశారు.ఈ కార్యక్రమాలను నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి పర్యవేక్షించగా ఆర్ ఐ శంకర్ రావు,సానిటరీ ఇన్స్పెక్టర్లు కిరణ్,నాగ భూషణం,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,మెప్మా సి ఓ శ్వేత,వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


కరీంనగర్ రూరల్,జులై 30 ,ప్రజాజ్యోతి:మండలంలోని ఎలబోతారం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బుచ్చాల తిరుపతి ఇటీవల గుండెపోటుతో మరణించాడు,ఎలబోతారం గ్రామ మాజీ సర్పంచ్ స్వర్గీయ కరివెద నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కరివెద వేణుమాధవ రెడ్డి బుధవారం మృతుడు తిరుపతి కుటుంబానికి25కిలోల



బియ్యం,రూ.2500నగదు అందజేశారు,సామాజిక కార్యకర్త కరివెద వేణుమాధవ రెడ్డి పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన కుటుంబాలకు ఆపద వచ్చింది అంటే ముందుంటూ గ్రామ ప్రజల మన్ననలను పొందుతున్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వేల్పుల శ్రీనివాస్,దారం జగన్నాథ రెడ్డి,ఆవుల శ్రీనివాస్ గ్రామస్థులు బుచ్చల మల్లేశం,లింగంపల్లి రాజు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లె ప్రతిమ పివి రావు కుమార్తె వివాహం

రామగిరి, జూలై 30 (ప్రజాజ్యోతి) : రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కూతురు సాధ్విక %-% అవినాష్ వివాహం బుధవారం పెద్దపల్లి రాఘవాపూర్ రాధకృష్ణ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవం జరిగింది. ఈ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, శైలజ, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తాసిల్దార్లు పి.సుమన్, దత్తు ప్రసాద్, రామ్మోహన్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, విద్యుత్ ఏఈ మహేందర్ రెడ్డి లతో పాటు సింగరేణి శ్రీరాపూర్ జీఎం మునగంటి శ్రీనివాస్, ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, ఎపీఏ జీఎం కొలిపాక.నాగేశ్వర్ రావు, రెస్యూ జీఎం కే.శ్రీనివాస్ రెడ్డి, ఏజీఎం, డిజీఎం లు పల్లెర్ల.నాగేశ్వరరావు, మచ్చగిరి.నరేందర్, చిట్టా వెంకటరమణ, జంగేటి.రాజశేఖర్, బానోత్ కర్ణ, శఫరుద్దీన్ ఎం రామ్మోహన్, సుదర్శనం, శబరుద్దీన్, వీర రెడ్డి, రవీందర్ రెడ్డి లతో పాటు పలు విభాగాలకు చెందిన



ప్రభుత్వ అధికారులు, పోలీసుల ఉన్నతాధికారులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ పాత్రికేయులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సైబర్ నేరాలు మాదాక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

### కొనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి

కోనరావుపేట:జూలై.30(ప్రజా జ్యోతి): సైబర్ నేరాలపై మాదకద్రవ్యాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని కొనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి అన్నారు మండలం లోని శివంగాలపల్లి గ్రామంలో ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం, వ్యాప్తి అధికంగా ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై గురించి ప్రజలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై అవగాహన చేశారు ఎక్కువగా నమోదవుతున్న సైబర్ నేరాలు ఫోన్ ద్వారా బ్యాంక్ అధికారులుగా నటిస్తూ ఓ టీ పి డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు అడిగి మోసాలు చేయడంఫేక్ లింకులు పంపించి డిజిటల్ ఫోన్ యాప్‌లు ద్వారా డేటా దొంగతనం లావాదేవీలకు సంబంధించిన ఎస్ ఎం ఎస్ ల ద్వారా ఫిషింగ్ మోసాలు సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్స్ ద్వారా మానసిక వేధింపులు ఉద్యోగాల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు మరియు లింకులు నకిలీ




మొబైల్ అప్లికేషన్లు క్రియేట్ చేసి వాటిని వాట్సప్ గ్రూప్ లలో పంపి వాటిని డౌన్లోడ్ చేసిన వెంటనే పర్సనల్ డేటా తీసుకొని బ్యాంకు అకౌంట్ లలో నుండి డబ్బులని దోచుకోవడం జరుగుతుందని సూచించారు అలాగేబ్యాంక్‌లు ఎప్పటికీ ఓ టి పి పాస్‌వర్డ్, ఎ టి ఎం పిన్ లాంటి వ్యక్తిగత సమాచారం అడగరాని ఎవరు కూడాాలుపవద్దని ఎటువంటి అప్లికేషన్స్ ను వాట్సాప్ గ్రూప్ లలో నుండి డౌన్లోడ్ చేసుకోవద్దనిగుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయకుండ ఉండాలని అనుమానాస్పద వెబ్‌సైట్లను ఉపయోగించవద్దని ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు, ఉచిత బహుమతులు పేరుతో వచ్చే ఫేక్ లింకులకు బలి కావద్దని పిల్లలకు మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ వహించాలని అన్నారు మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని గంజాయి, హషీష్, హెరాయిన్, బ్రౌన్ షుగర్ వంటి మాదక ద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ధ్వంసం చేస్తాయని తెలిపారు యువత మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముఖ్యంగా స్నేహితుల ఒత్తిడిలో డ్రగ్స్ వినియోగం నేరం మాత్రమే కాకుండా, కుటుంబం, భవిష్యత్తు రెండింటినీ నాశనం చేస్తుందని అన్నారు ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నారని లేదా వినియోగిస్తున్నారని గమనించిన వారు తక్షణమే 100 కు డయల్ చేయాలని సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

### పోలీస్ స్టేషన్ కు తరలింపు

### అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు ఎస్ ఐ రాహుల్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట, జులై:30 (ప్రజాజ్యోతి): మట్టి రవాణకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా టిప్పర్ లో అక్రమంగా మట్టిని నింపుకొని మాచారెడ్డి నుండి బొప్పాపూర్ గ్రామం వైపుకు వస్తున్న టిప్పర్ ను ఎల్లారెడ్డిపేట పోలీసులు పట్టుకున్నారు.టిప్పర్ డ్రైవర్ ని విచారించగా మాచారెడ్డి మండలం భవానిపేటకు చెందిన కరెయ్యగారి శ్రీనివాస్ అని తెలిపోయినట్లు ,మట్టి టిప్పర్ ను, డ్రైవర్ శ్రీనివాస్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ ఎస్ ఐ కె . రాహుల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలించే వారెవరైనా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రాహుల్ రెడ్డి హెచ్చరించారు.



# హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన ప్రణవ్

## కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట- ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జూలై30( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని,రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి



మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు.గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్ లో అమ్మితే కఠిన చర్యలు

## జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

**ఇల్లందకుంట,జూలై 30 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఆగ్రోస్ కేంద్రాలు, ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ...ప్రతీ షాపులోని యూరియా నిల్వలను, కొనుగోలు పక్రియను, బిల్లు బుక్, స్టాక్ రిజిస్టర్లను , ధరల పట్టికలను పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మిన, యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మినా, చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఈవోలు



రాకేష్ మమత, సంపత్, ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులు పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్ల పరిశీలన

**గోదావరిఖని , జులై 30(ప్రజా జ్యోతి) :** రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.బుధవారం అంతర్గాం మండలం గోలివాడ అంబేద్కర్ చౌరస్తా క్రీడా ప్రాంగణాన్ని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారెస్పీ కాల్వలు 17ఎల్,27 ఎల్ కింద పాలకుర్తి,అంతర్గం మండలంలో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందన్నారు.ఆగస్టు 3న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరై ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం,నూతన రేషన్ కార్డుల పంపిణీ,మహిళా శక్తి సంబరాలు వంటి



కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య,ఈ ఈ ఎల్లంపల్లి స్వామి,తహసిల్దారులు రవీందర్,ఈశ్వర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆగస్టు 3న ఉచిత వైద్య శిబిరం

**గోదావరిఖని , జులై 30(ప్రజా జ్యోతి) :** సింగరేణి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య,సంక్షేమం కోసం గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆగస్టు 3న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సింగరేణి ఆర్జీవన్ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ యన్.బలరాం ఆదేశాల మేరకు హైదరాబాద్ కేర్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, కార్డియాల జిస్ట్,న్యురోలాజిస్ట్,మెడికల్ గాస్ట్రోలాజిస్ట్,యురోలాజిస్ట్ వైద్య పరీక్షలు చేస్తారని వెల్లడించారు.

ఆసక్తి గల సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆగస్టు 2లోపు మెడికల్ కార్డ్ లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,మరిన్ని వివరాల కోసం సింగరేణి ఏరియా హాస్పిటల్ సంప్రదించాలని కోరారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## అక్రమ రవాణాచేస్తూ పట్టుబడ్డ ఇద్దరి బైండోవర్

## కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,జులై 30 ,ప్రజాజ్యోతి:**ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే



కఠిన చర్యలుతీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు,బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల క్రితం ఇసుక అక్రమ రవాణాచేస్తూ పట్టుబడ్డ నగునూర్ గ్రామానికి చెందిన బుర్రగాళ్ళ మహేష్(27),సూర అశోక్(26),ఇద్దరు వ్యక్తులను తహసీల్దార్ ఎదుట బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు,ప్రభుత్వ అనుమతి ఉన్న ఇసుక క్వారీల నుంచే ఇసుకను రవాణా చేయాలని నిర్మాణదారులు అనుమతి ఉన్న క్వారీల ఇసుకనే కొనుగోలు చేయాలన్నారు.అనుమతిలేని ఇసుకగా తెలిసి, ప్రభుత్వ ఆదాయం కోల్పోయే విధంగా అక్రమార్కుల వద్ద కొనుగోలు చేస్తే కేసులను ఎదుర్కోవల్సివస్తుందని హెచ్చరించారు,

# నాణ్యమైన వైద్య సేవలు అందించండి.

## కలెక్టర్ పమేలా సత్పతి


**కరీంనగర్ బ్యూరో, జూలై 30, (ప్రజాజ్యోతి) :**ప్రభుత్వ ఆసుపత్రులకు



వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లాలోని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు.ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు, అందుతున్న సేవలను తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎన్ సీడీ రిపోర్టు, ఆబా,ఆరోగ్య మేళా కింద జరిగిన పరీక్షల వివరాలను తెలుసుకున్నారు.ఐపీ వార్డుకు వెళ్లి రోగుల పరిస్థితి ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ కు వెళ్ళి సౌకర్యాలు పరిశీలించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని పేర్కొన్నారు.వారి వెంట జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ, అధికారులు సనా,నాజియా తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక ఫైరింగ్ శిక్షణలో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ క్రైం,జులై 30 ,ప్రజాజ్యోతి:** వార్షిక ఫైరింగ్ శిక్షణలో ప్రతి ఒక్క పోలీసు ఉత్తమనైపుణ్యాన్ని ప్రదర్శించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కోరారు.కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసులకు ఫైరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు, అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి ఆయన సిబ్బందిలో ఉత్సాహం నింపారు. అనంతరం సీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని ఫైరింగ్ శిక్షణలో అధికారుల పర్యవేక్షణలో జాగ్రత్తగా ప్రాక్టీస్ చేసి నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు.ప్రతి బుల్లెట్ లక్ష్యం వైపే బుల్ పడేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని జిల్లా పోలీసు శాఖ ఉన్నతి కోసం ముందడుగు వేయాలన్నారు,ఈ ఫైరింగ్‌లో 0.9ఎం ఎం పిస్టల్,ఏకె-47 రైఫిల్ ఇతర ఫైర్ ఆర్మ్స్‌తో ప్రాక్టీస్ చేస్తారని ఆయన తెలిపారు,

# పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

**పేద విద్యార్థిని చదువు కోసం అవసరమైన ఫీజు చెల్లించేందుకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.**

కోనరావుపేట:జూలై.30(ప్రజాజ్యోతి):మండలం లోని నాగారం



గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు - రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో ఏడవ వ తరగతి చదువుతుంది.ఏడవ తరగతి కోసం రెండు లక్షల యాభై వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# టూటౌన్ పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**కరీంనగర్ క్రైం,జులై 30 ,ప్రజాజ్యోతి:**

నగరంలోని గోదాంగడ్డ ప్రాంతంలో బుధవారం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు,ఈ తనిఖీల్లో ఆరుగురు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా, నెంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేసిన 20 వాహనాలను పట్టుకున్నారు,ఈ సందర్భంగా ఎస్సై దేశి చంద్రశేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ సీపి గౌస్ ఆలం,టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి ఆదేశానుసారం ఈరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించామని తెలిపారు,తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరమని అన్నారు,మద్యం సేవించిన వ్యక్తి ప్రమాదానికి గురవడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలు బలి తీసుకుంటున్నారని ఈ ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.తాగి వాహనం నడిపే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ తనిఖీల్లో టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

# తల్లిని పట్టించుకోని కొడుకు

**పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు**

**తంగళ్ళపల్లి , జూలై 30 (ప్రజా జ్యోతి):**

నవ మాసాలు మోసి.. కని.. పెంచిన తల్లిని పట్టించుకోని ఓ కొడుకుపై తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళితే,తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బాలసాని ఎల్లవ్వ (85) అనే వృద్ధురాలికి ఒక కొడుకు, ముగ్గురు కూతుర్లు సంతానం ఉన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం తన కొడుకు బాలసాని నారాయణ ఆస్తి మొత్తం తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఆస్తి తన చేతిలోకి రాగానే కొడుకు తల్లి ఆలనా పాలన మరిచి పోయాడు. కన్నతల్లికి కనీసం తిండి పెట్టడం లేదని, తన ఆరోగ్యం బాగాలేక పోయినా కూడా పట్టించుకోవడం లేదని సదరు వృద్ధురాలు కొడుకు నారాయణతోపాటు కోడలు పద్మపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు బుధవారం ఎస్ఐ ఉపేంద్ర చారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించిన కొడుకు ఉదంతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో చర్చనియంశంగా మారింది.

# ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ

**గత ప్రభుత్వం మహిళా సంఘాలను నిర్వీర్యం చేసింది**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**







కోనరావుపేట:జూలై.30.(ప్రజా జ్యోతి): ఇందిరా మహిళా శక్తి పతాకంలో భాగంగా నిమ్మపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మహిళలకు అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో విజయ భారతీ గ్రామైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విత్తనాల దుకాణాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు.అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు.అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు.గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించారాని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వం మహిళా సంఘులను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు.తొంభై మూడు లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.గతంలో 15 మంది మహిళలతో మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకొనేవారని అప్పుడు సంఘాలకు పది వేల రూపాయలు లోన్ గ ఇచ్చే వారని అన్నారు.అనాడు మహిళ సంగంలో ఎవరైనా చనిపోతే ఆర్థిక సహాయం అందించే వారని కానీ గత పది సంవత్సరాలలో మహిళ సంగాలను నిర్వీర్యం చేశారని అన్నారు.2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 84 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు.నాలుగు వేల మూడు వందల యాభై సంఘాలకు ఐదు కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా 6680 మేర కొట్ల మహిళలకు అదా అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ డైరెక్టర్లు అజీమ్ పాషా జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా సీనియర్ నాయకులు జగన్ రెడ్డి మానుక సత్యం భూమేష్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రణవ్ పై వ్యక్తిగత దూషణలు చేస్తే ఊరుకునేది లేదు



**జమ్మికుంట,జూలై30 ( ప్రజాజ్యోతి ):**

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ పై ఉద్దేశించి పూర్వకంగా వ్యక్తిగత దూషణలు చేస్తే ఊరుకునేది లేదని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోలేని సత్యనారాయణ రావు పై కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మికుంట లో విలేకరుల సమావేశంలో మొలుగూరి సదయ్య మాట్లాడుతూ... సత్యనారాయణ రావు సీనియర్ రాజకీయ నాయకుడు అయి ఉండి వ్యక్తిగత విషయాలు మాట్లాడడం ఆయన వ్యక్తిగత విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దగ్గర మెప్పు కోసం విలువలు తగ్గి మాట్లాడదాన్ని హితువు పలికారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజల వద్దకు చేరే విధంగా శాయశక్తుల కృషి చేస్తున్నారు. వారిని అసభ్యంగా మాట్లడడం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడినందుకు వారి మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్, టీపీసీసీ ప్రచార సభ్యులు సాయిని రవి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మ్యాన్ కార్యదర్శి పింగిలి రాకేష్, జమ్మికుంట మాజీ వార్డ్ మెంబర్ చంద్రగిరి శ్రీనివాస్, జమ్మికుంట మండలం మహిళా అధ్యక్షురాలు తోట సప్న , మార్కెట్ డైరెక్టర్ సదానందం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఉద్యోగులను, అధికారులను జిల్లా కలెక్టర్ వేధించలేదు

## అసత్య ప్రచారాలను ఖండించిన జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ , రెవెన్యూ సంఘాల నాయకులు



**రాజన్న సిరిసిల్ల, జూలై- 30 (ప్రజా జ్యోతి):** సామాజిక మాధ్యమాలలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఏసి , వివిధ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పై సామాజిక మాధ్యమంలో జరుగుతున్న అసత్య ప్రచారాల పై సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ , రెవెన్యూ సంఘాల నాయకులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించి ఖండించారు. కలెక్టర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై ఫేస్ బుక్, యూ ట్యూబ్ చానెల్స్ లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 13 నెలలుగా జిల్లా కలెక్టర్ సిరిసిల్లలో పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఉద్యోగులను కలెక్టర్ ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కలెక్టర్ అనే గౌరవం లేకుండా కలెక్టర్ ఇష్టారాజ్యం, ఉపాధ్యాయుల వేధింపులు పేరిట ఇష్టం వచ్చినట్టు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అధికారులను, ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎక్కడా, ఎప్పుడు వేదించ లేదని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా ఉద్యోగులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉద్యోగులకు సంబంధం లేదని, అనవసరంగా కలెక్టర్, జిల్లా యంత్రాంగంపై దురుద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేయవద్దని అన్నారు.సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియమ నిబంధనల ప్రకారం న్యాయంగా కలెక్టర్ విధులు నిర్వహిస్తున్నారని, రాజ్యాంగ బద్ధ విలువలను తూచా తప్పకుండా పాటిస్తున్నారని అన్నారు. ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం క్షమించ రాని నేరమని అన్నారు.వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోవడంలో కలెక్టర్ నాయకత్వంలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ఎంతో ఉందని అన్నారు. ఉద్యోగులతో సత్సంబంధాలు నిర్వహిస్తూ మధ్య ఫలితాలు సాధిస్తున్న కలెక్టర్ పట్ల ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. జిల్లా పరిపాలనలో అధికారులకు కలెక్టర్ స్వేచ్ఛను ఇస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారని, కలెక్టర్ పట్ల అసత్య ప్రచారాలు చేయడం దారుణమని అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన జిల్లా అధికారులు సిరిసిల్లలో 6 మంది ఉన్నారని, కలెక్టర్ ఎక్కడ కూడా ఎవరి పట్ల వివక్ష చూపించ లేదని అన్నారు. జిల్లా అధికారుల అసోసియేషన్ (డోర్స్) సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ముక్కు సూటిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు నియమ నిబంధనలు ప్రకారం పకడ్బందీగా అమలు చేయడంలో సిరిసిల్ల జిల్లా ముందు ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ , నూతన రేషన్ కార్డుల పంపిణీ, సమగ్ర సర్వే వంటి అన్ని అంశాలలో సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఉపాధ్యాయుల అడ్జెస్ట్ మెంట్ అంశంలో కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ గౌరవాన్ని కించపరిచేలా అసత్య వార్తలు ప్రచారం చేసిన యూట్యూబ్ ఛానల్ పట్ల అత్యంత కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో చేరినప్పుడే బదిలీలు సహజమని, ఇక్కడ ఎటువంటి విభేదాలు లేకుండా మనం పని చేస్తున్నామని అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలో ఉద్యోగులను బదిలీ చేసే అవకాశం కలెక్టర్ కు ఉందని, ఏ ఉద్యోగి కూడా వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేయనప్పటికీ యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతుచిక్కని వ్యాధితో అవయవాలు పాడై చిన్నారి మృతి

## లక్షలు ఖర్చు చేసిన దక్కని ప్రాణం సుద్దాలలో విషాదం



**కోనరావుపేట:జూలై.30.(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఎర్రవెల్లి మహేష్, బాబాయి దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. చిన్నకూతురైన ఆమూల్య (10) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతుంది. ఈక్రమంలో పదిహేను రోజుల క్రితం చిన్నారి అస్వస్థతకు గురికాగా సిరిసిల్లలోనిఓ హాస్పటల్ కు తరలించారు. పరీక్షించిన వైద్యులు హైదరాబాద్ తరలించాలని సూచించగా కిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వెళ్లారు పరీక్షించిన వైద్యులు చిన్నారి శరీరంలోఅవయవాలు పూర్తిగా పాడైనవని, కోమాలోకి వెళ్లిందని చెప్పారు. సుమారు రూ పదిహేను లక్షల వరకు ఖర్చవుతుందని చెప్పారు. కూలీ పనిచేసుకునే తల్లిదండ్రులు పాపనుకాపాడుకునేందుకు రూ.పది లక్షల వరకు అప్పు తీసుకువచ్చి వైద్యం చేయించారు. అయిన కూడా పాపాకు నయం కాకపోవడం, డబ్బులు లేకపోవడంతో ప్రభుత్వదవాఖానకు తరలించారు. ఈక్రమంలో చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురై బుధవారం తెల్లవారుజామున మృతిచెందింది. పదిహేను రోజులు కోమాల్లో ఉండి, అప్పు తెచ్చిచికిత్స కోసం ఖర్చు చేసిన చిన్నారి బ్రతకపోవడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఇంత చిన్నవయస్సులోనే నిండు నూరేళ్లు నిండాయని చిన్నారిపై ఆతల్లిపడి రోదించిన తీరు గ్రామస్తులను కంటతడిపెట్టించింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# గొర్రెల మేకల కాపరుల మహాసభ విజయవంతం చేయాలి

## తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ



**కరీంనగర్ బ్యూరో, జూలై 30, (ప్రజాజ్యోతి):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్. 18వ వార్షిక అత్యవసర మహా సభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్. పక్కన గల ఇందిరా గార్డెన్ లో 18వ వార్షిక అత్యవసర మహాసభ ఈ నెల30 అనగా గురువారం ఉదయం 11 గంటలకు కరీంనగర్ జిల్లాలో పద్మనగర్ లో గల ఇందిరా భవన్ లో జరుగును ఇట్టి సమావేశానికి విచ్చేస్తున్న వారికి మధ్యాహ్నం భోజనాల సదుపాయం కూడా కలగజేశారు. శ్రీయుత పర్సన్ ఇంచార్జ్ జిల్లా యూనియన్ కరీంనగర్ ఆధ్వర్యంలో జరుగుచున్నది కావున కురుమ,యాదవ సోదరులు గ్రామాల గొర్రెల కాపరుల సహకార సంఘాల అధ్యక్షులు విచ్చేసి ఇట్టి మహాసభ విజయవంతం చేయాలని కోరారు.తెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం. జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఉన్న గత పాలకవర్గం పదవి కాలం పూర్తయి ఆరు సంవత్సరాల పూర్తయింది కాని. నూతనంగా ఏర్పడ్డ 7 జిల్లాల వారిగా జిల్లాల వారీగా నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయుటకు అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారనీ గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలకు పంపిణీ కార్యక్రమం. రెండో విడత గొర్ల పంపిణీ జరగనే లేదన్నారు. ఒకవేళ జరిగిన గాని అందులో చాలావరకు అవకతవకలు జరిగాయని అలాగే గత పాలకవర్గంలో (ఎన్సిడిసి) సబ్సిడీ రుణాలు చాలావరకు రికవరీలో జాప్యం జరుగుచున్నదనీ అన్నారు. అందుకు కారణం పాలకవర్గం లేకపోవడం గడువైపోయి ఆరు సంవత్సరాలు గడిచాయి అయినా కానీ రుణాలు రికవరీ చేయడంలో జాప్యం జరుగుచున్నదనీతెలంగాణ గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్. తెలిపారు. జిల్లా సహకార సంఘం ఎన్నికల జరిపి నూతన పాలకవర్గం ఏర్పాటు చేయుటకు. పలుమార్లు ఇట్టి విషయాన్ని జిల్లా ఇన్చార్జి అధికారులకు పలుమార్లు తెలియజేసి కరీంనగర్ జిల్లా గొర్రెల కాపరుల సహకార యూనియన్ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఇన్చార్జి అధికారులకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అలాగే షిప్ అండ్ గోట్ ఫెడరేషన్ అధికారులకు, గత ప్రభుత్వం హయాంలో ఉన్న చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కు జిల్లా ఎలక్షన్లు జరిపి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని చాలాసార్లు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కురుమ,యాదవ సోదరులారా మన గొర్ల కాపరుల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల 7 జిల్లాలు జగిత్యాల,రాజన్న సిరిసిల్ల,పెద్దపెల్లి, జయశంకర్ భూపాల్ పల్లి సిద్దిపేట,హనుమకొండ జిల్లా లో గల కురుమ యాదవ గొర్రెల కాపర్ల సహకార సంఘాల నూతన అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు చొరవ తీసుకుని గొర్రెల కాపరులు సహకారం సంఘాల అభివృద్ధి కోసమై ప్రతి ఒక్కరు ఇట్టి18వ వార్షిక అత్యవసర మహాసభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. 7జిల్లాల వారీగా సంఘాన్ని విభజించి, వాటాదనం విభజించి నూతనంగా జిల్లా వారిగా జిల్లా సహకార సంఘం యూనియన్ లిమిటెడ్ ఏర్పాటు చేయడం గురించి పలు రకాల తీర్మానాలు,ఎజెండా ప్రకారం ఇతర అంశాలు ఉమ్మడి జిల్లా పర్సన్ ఇంచార్జ్ జిల్లా యూనియన్ అనుమతితో నిర్ణయించబడతాయి అని తెలిపారు. ఇట్టి సమావేశం కి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల యాదవ గొర్రెలు,మేకల కాపర్ల సహకార సంఘాల గ్రామ అధ్యక్షులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కి భారీ విరాళం

## గోపుర నిర్మాణం కి భూమి పూజ

**ఇల్లందకుంట,జూలై30 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం చిన్న కోమటిపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం గోపుర నిర్మాణ పూజ ఆలయ అర్చకులు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిట్ల చంద్రమౌళి మాట్లాడుతూ.. గర్భాలయం గోపుర నిర్మాణం కు విరాళంగా 11లక్షల 50వేలు రూపాయలు అమెరికా లో స్థిరపడిన వరంగల్ కి చెందిన తౌటం నరసింహస్వామి - వనజ కుమారుడు శశాంక తేజ - జ్ఞానదీపిక అందించి నిర్మాణం పనుల పూజ చేపట్టారని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజలు కుల వివక్ష లేకుండా జీవించాలి

**-జిల్లా విజిలెన్స్ ఎస్ సి ఎస్ టి కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతి నాయక్.**



**ఎల్లారెడ్డిపేట, జులై 30:ప్రజాజ్యోతి:**
గ్రామాల్లో ప్రజలు కుల వివక్ష లేకుండా కలిసి మెలిసి జీవించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విజిలెన్స్ ఎస్ సి ,ఎస్ టి కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతి నాయక్ కోరారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే, మానవ హక్కుల పరిరక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా విజలెన్స్ ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యుడు అజ్మీరా తిరుపతినాయక్ పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి కుల వివక్ష ఉండకూడదని ,అన్ని వర్గాల కలిసిమెలిసి జీవించాలనిసూచించారు. గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి పాటించవద్దని, అలా చేస్తే అధికారులు చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎస్సీ ,ఎస్టీలకు జరిగే ఇబ్బందులపై, జిల్లా,మండల ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామాలలోనీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన పిల్లలు మంచిగా చదువుకొని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. రిజర్వేషన్ల ద్వారా లభిస్తున్న ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. చదువుకునే విద్యార్థులుచెడు మార్గాన్ని ఎన్నుకోవద్దన్నారు. గంజాయి ,డ్రగ్స్ కు అలవాటు పడ వద్దవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి పవిత్ర ,ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఏ ఎస్ ఐ వెంకటరమణ తహసీల్దార్ ఆఫీస్ కార్యాలయ ఉద్యోగి సంతోష్, గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త మమత,ఈ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్, ప్రభుత్వ చౌకధరల డీలర్ రమాదేవి తోపాటు రవీందర్ రెడ్డి, ప్రవీన్ రెడ్డి, శంకర్ గౌడ్, నారాయణ గౌడ్, లచ్చిరెడ్డి, వినోద్, హిమాజీ ,నవీన్, సత్యంరావు, బాల్ రెడ్డి,రవీందర్ రెడ్డి లతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాల విద్యార్థులకు వ్యవసాయం పై అవగాహన

**సుల్తానాబాద్ జులై 30 (ప్రజా జ్యోతి):**
విద్యార్థులకు అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉండాలని పాఠశాల డైరెక్టర్ భూసార రవీందర్ అన్నారు బుధవారం సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులకు ఫామింగ్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయంపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కల్పించేందుకు పొలం బాట పట్టడం జరిగిందన్నారు రైతు యొక్క కష్టం పండించే పంటపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమారాణి సుజాత ఎస్.కె ఇక్బాల్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# శ్రమను చిరునవ్వుగా మార్చే శక్తి ప్రతి సమస్య వెనుక పరిష్కారం ఉంటుంది!

**- ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం**
**- ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం**
**- సీనియర్ విద్యావేత్త - ఐ.పీ.జి.ఏ.ప్రొఫెషనల్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత**



**జగిత్యాల,జులై 30, (ప్రజాజ్యోతి):**
మనిషి జీవితం అంటే సమస్యలు తప్పనిసరి. ప్రతి రోజు ఏదోఒక అడ్డంకి మన ముందుకు వస్తూనే ఉంటుంది. కానీ ఆ సమస్యలతో పాటు పరిష్కారాలూ కలగలిపి వుంటాయి. భగవంతుడు ఒక తాళం సృష్టిస్తే, దానికి తాళం చెవి కూడా కలిపేలా చేస్తాడు. తాళం ఒక్కటిగా పనిచేయదుబీ తాళం చెవి లేకుండా తాళం పని చేయదు. అదే లాజిక్ మన జీవితానికీ వర్తిస్తుంది. అంటే %-% దేవుడు పరిష్కారంలేని సమస్యను ఎప్పుడూ మన జీవితం వైపు పంపడు. మనం తలచుకుంటే, ఆ పరిష్కారాన్ని కనిపెట్టగలం. సమస్యను చూసే మన దృష్టికోణం మారితే, పరిష్కారమే మనకున్న కొండంత శక్తిగా మారుతుంది.మన మాటలు మన జీవితానికి ఆయుధం లాంటివి. వాడకం మీద ఆధారపడి అవి నిర్మాణం చేస్తాయో, కూల్చేస్తాయో నిర్ణయమవుతుంది. మాట తూటాలకంటే వేగంగా గుచ్చగలదు. కానీ అదే మాట ఒక చల్లని గాలి లా గుండెను తాకుతుంది. మనం ఎలా మాట్లాడుతున్నామో, ఎలా స్పందిస్తున్నామో ఆధారపడి మన చుట్టూ ఉన్న ప్రపంచం మారుతుంది. మన మాట మన ఆత్మను ప్రతిబింబిస్తుంది. అది కత్తిలా గుచ్చుతుందా? లేక సూదిలా కలుపుతుందా? అన్నది మన సంస్కారంపై ఆధారపడి ఉంటుంది.జీవితం అంటే మనుషుల మధ్య సంబంధాలు. మనం సూదిలా ఉండాలి %-% బంధాలను కుట్టేలా. కత్తెరలా కాకూడదు %-% సంబంధాలను చించేలా. సూది ఐక్యతకు సంకేతంబీ కత్తెర విభజనకు నిదర్శనం. మన మాటలు, ప్రవర్తన, మనసు %-% ఇవన్నీ కలిసినపుడే జీవితం చక్కని గీతగా మారుతుంది. నిజం ఎప్పుడూ నిలిచే శక్తిగా ఉంటుంది. అది మారదు. కానీ నిజం వల్ల ప్రపంచం మారుతుంది. అవును %-% నిజాయితీ, ధైర్యం, సహనం, వినయం %-% ఇవి మనిషిని మహోన్నతమైన స్థితికి చేర్చే విలువలు.కష్టాలు మనకు శత్రువుల్లాగా కనిపిస్తాయి. కానీ వాటిని ఎదుర్కొనే ధైర్యం కలిగి ఉంటే, అవే మన మిత్రులవుతాయి. సమస్యలు లేనిదే సుఖం లేదు. సుఖానికి పునాది సమస్యే. ఆ సమస్యల మధ్య మనం చిరునవ్వుతో, నిగ్రహంతో, నమ్మకంతో ముందుకెళ్తే %-% జీవితం అద్భుతంగా మారుతుంది.నిజమైన స్నేహితుడు నీకు అవసరం ఉన్నపుడు తోడుంటాడు. యుద్ధ సమయంలో యోధుడి ధైర్యం తెలుస్తుంది. పేదరికంలో భార్యాభర్తల బంధం పరీక్షించబడుతుంది. వినయమే గొప్పతనానికి నిదర్శనం. అలాగే, ఒకరి తప్పును క్షమించగలవాడు %-% బలమైనవాడు. తన తప్పు అంగీకరించి క్షమాపణ చెప్పగలవాడు %-% ధైర్యవంతుడు. ఇవే మనిషి నిండైనతనానికి సూచకాలు.చివరగా, ఈ జీవితంలో ప్రతి అనుభవం ఒక ఆణిముత్యం లాంటిది. అది తళుక్కున మెరిపించగలదే కానీ, ముందు ముదురు నీళ్లలో మెత్తబడాలి. మనం ఆ అనుభవాలను గుండెతో అర్థం చేసుకుంటే, అవే జ్ఞానదీపాలవుతాయి. అవే మన జీవితాన్ని వెలిగించే శాశ్వత సత్యాల శిఖరాలు అవుతాయి. మరి, ఆ శిఖరాలను చేరుకోవాలంటే మనలో ఉండాలి %-% ఓ నమ్మకం, ఓ నవ్వు, ఓ నిగ్రహం, ఓ ప్రేమ.

## సన్న రకం వరి ధాన్యానికి 5 వందల రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలి.

**-భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేటలో -ధర్నా ,రాస్తా రోకో.**



**ఎల్లారెడ్డిపేట జులై 30:(ప్రజా జ్యోతి) :**
రాష్ట్రంలోఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులు పండించే సన్న రకం వరి ధన్యానికి క్వింటాలుకు 5వందల రూపాయల బోనస్ చెల్లిస్తామన్న హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.స్థానిక పాత బస్టాండ్ లోని కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై బిజెపి పార్టీ శ్రేణులు బైఠాయించి ఆందోళనకు దిగారు.రైతులు పండించిన వారిధన్యానికి బోనస్ చెల్లిస్తామని మాయమాటలతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి సన్నరకం వారి ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించిందని,రైతులు విక్రయించిన ధాన్యానికి నాలుగు నెలలు అవుతున్నా ధాన్యం డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో పడలేదని మండల బీజేపీ నాయకుడు రేపాక రామచంద్రారెడ్డి తో పాటు పలువురు నాయకులు ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు,ప్రజలు తగిన బుద్ధి చెపుతారని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి నాయకులు నిర్వహించిన రాస్తారోకో మూలంగా ఇరు వైపులా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.దీంతో ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ మోతిరామ్ నాయక్ తో పాటు పలువురు పోలీసులు బీజేపీ నాయకుల ఆందోళనను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఎంపీటీసీ ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి లు నంది నరేష్, దాసరి గణేష్ ,శాగ లక్ష్మణ్, బాలాగౌడ్, మహిళా మోర్చా నాయకురాళ్లు దాసరి పూర్ణిమ, లహరి ,స్రవంతి తేజస్వి,బిజెపి యువమోర్చా నాయకులు కిరణ్ నాయక్, రవి నాయక్, కమ్మరి ఆంజనేయులు,నాయకులు వంగ బాపురెడ్డి, కంచర్ల పరశురాములు, రంజిత్, వంగల రాజిరెడ్డి ,మెడిశెట్టి బాలయ్య, గడ్డం రవి, రవీందర్ నాయక్, సత్యం రెడ్డి ,గుర్రాల రాజిరెడ్డి, కిషన్, బాలకృష్ణ ,తిరుపతి, ప్రకాష్, గణేష్ నాయక్, జవహర్, పరశురాం రెడ్డి, చరణ్ గౌడ్ ,నవీన్ ,సాగర్ తో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు అలీ నవాబ్ ను పరామర్శించిన ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్

**కోరుట్ల జులై 30 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు టైగర్ అలీ నవాబ్ అనారోగ్యం పాలై ఈమధ్యనే ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన విషయం తెలిసి తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అలీ నవాబ్ ను పరామర్శించారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కేంద్రం లోని ఆయన నివాసంలో జేఏసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షుడు అల్లే రాము, పాత్రికేయులు షేక్ రహీం, వనతడుపుల నాగరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు



శనిగారపు రాజేష్ లతో కలిసి ఆలీ నవాబ్ ను పరామర్శించిన పేట భాస్కర్ ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బీసీలను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం





**కోరుట్ల జులై 30 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

కోరుట్ల పట్టణంలో గల ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన ఆగస్టు 2వ తేదీన హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని భారతీయ జనతా పార్టీ నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు బిసి లు గతంలో 56 శాతం ఉంటే ఇప్పుడు 45 శాతం ఎలా అవుతోందనీ ప్రశ్నించారు బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని చెబుతూనే అందులో 10 శాతం మైనార్టీలను చేర్చడం ఎంతవరకు సమంజసం అన్నారు బీసీలకు 42 శాతం ఇచ్చేవరకు భారతీయ జనతా పార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మాట తప్పిన మాట వాస్తవం కాదా అని అసెంబ్లీలో బిసి లు ఎంతమంది మంత్రులు ఉన్నారో చెప్పాలన్నారు అనంతరం భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కనిపిస్తామంటూనే 10 శాతం మైనార్టీలను చేర్చడం ఎంతవరకు సమంజసం అని బీసీలను మోసం చేస్తుందని అందుకు నిరసనగా ఆగస్టు 2వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాకు బిజెపి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పింది కానీ అందులో 10 శాతం మైనారిటీలకు అవకాశం కల్పించడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో రాజ్యసభలో ఆమోదింప చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్, కోరుట్ల ప్రభారి గుంటుక సదాశివ్ మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్, తిరుమల వాసు, ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, బెక్కం అశోక్, సత్యనారాయణ, నర్సయ్య, రమణ, రాఘవులు, సత్యనారాయణ బిజెపి వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో బోర్ ఏర్పాటు

## హర్షం వ్యక్తం చేసిన కోనాపూర్ గ్రామస్తులు



**కొడిమ్యాల,జూలై 30,(ప్రజాజ్యోతి):**

మండలం కోనాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో త్రాగునీటి కొరత ఉందని బీజేపీ నాయకులు పులి తిరుపతి గౌడ్,మండల అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి కేంద్ర మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఎంపీ నిధులతో బోర్ మంజూరు చేయగా బుధవారం బీజేపీ నాయకుడు గుంటుకు అంజి,గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోర్ విజయవంతంగా వేయించడం జరిగింది. తిరుపతి మాట్లాడుతూ బోర్ మంజూరుకు సహకరించిన రవీందర్ రెడ్డి,నర్సింహారెడ్డి అడగగానే స్పందించి బోర్ వేయించిన బండి సంజయ్ కు ముదిరాజ్సంఘ సభ్యులు,గ్రా మస్తులుకృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలోబీజేపీనాయకులుబుర్రనరేష్,వెంకటేష్,రవి,లింగమూర్తి,శ్రీను,హరీష్,శేఖర్,అజయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలకు గుర్తింపు న్యాయమూర్తికి ప్రశంసాపత్రం



**జగిత్యాల టౌన్, జూలై 30,(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా చట్ట సేవాధికార సంస్థ%-%,జగిత్యాల) ఆధ్వర్యంలో 2025 జూన్ 14న విజయవంతంగా నిర్వహించబడిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో విశిష్ట సేవలందించినందుకు రెండో శ్రేణి న్యాయమూర్తి గంప కరుణాకర్ కు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ ప్రశంసాపత్రాన్ని డీఎల్ఎస్ఏ, జగిత్యాల ఛైర్పర్సన్ సి. రత్న పద్మావతి స్వయంగా అందజేశారు. డీఎల్ఎస్ఏ ఛైర్పర్సన్ సి. రత్న పద్మావతి మాట్లాడుతూ, “న్యాయ సేవల బలోపేతానికి న్యాయమూర్తుల కృషి అమోఘం. ఈ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అనేక న్యాయమూర్తులు, సిబ్బంది నిష్ఠతో పాల్గొన్నారు. అందరికీ అభినందనలు తెలిపారు.

## కన్నుల పండుగ గా శ్రీ సరస్వతి గోవిందరాజుల నాలుగవ ఆరాదనోత్సవం

### -శ్రీ గోవిందరాజులు గడిపిన గది ఆధునీకరణ విగ్రహ ఆవిష్కరణ



**ఎల్లారెడ్డి పేట, జూలై 30 : (ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సధనములో శ్రీ సరస్వతి గోవిందరాజుల ఆరాదనోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా బుధవారం శ్రీ సరస్వతి గోవిందరాజుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో. శ్రీ గోవిందరాజులు గడిపిన గదిని ఆధునికరించి అందులో అయన విగ్రహాన్ని పద్మ పీఠం మీద ఏర్పాటుచేసి భక్తుల సమక్షంలో గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ సత్సంగ సధనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి నగుబోతు శ్రీ నివాస్ గుప్తా , బాల లక్ష్మి, కూర హన్మండ్లు, పుష్పల దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆవిష్కరించారు, శ్రీ సరస్వతి గోవిందరాజులు వాడిన తాళం తబుల, హార్మోణీ, తాంబూరా ఆయన రాసి ముద్రించిన పుస్తకాలు ఆయన జ్ఞాపకార్థం అందులో మ్యూజియం లాగా గదిని చూడముచ్చటగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సత్సంగ సధనం ప్రతినిధులు రామ్ రెడ్డి, బొందుగుల మార్కండేయ గుప్తా ,లక్ష్మి నారాయణ గుప్తా, రాము గుప్తా , మేగి నరసయ్య, బండారి బాల్రెడ్డి, పోతు ఆంజనేయులు, ద్యాప దేవయ్య , అనంతరెడ్డి ,వనం రమేష్, గాజుల దాసు, ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల భక్తులు మహిళల భక్తులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా బ్రహ్మచారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ సరస్వతి గోవిందరాజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాలలో 1008 సత్సంగాలు ఏర్పాటు చేసి ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించారన్నారు. అందులో భాగంగానే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేట గ్రామ శివారులో ఆరు దశాబ్దాల క్రితం సత్సంగ సదనం (భక్త సంఘం) ఏర్పాటు చేశారనన్నారు, నాటి నుండి నేటి వరకు హరే రామ నామ సంకీర్తన నిర్వహిస్తున్నమన్నారు. దీనితోపాటు వివిధ రాష్ట్రాల్లో సప్తపురులలో నామస్మరణ సత్సంగ భవనాలను నిర్మించుకోవడం జరిగిందన్నారు. భక్త సంఘంలో ప్రతిరోజు హరే రామ నామస్మరణతో పాటు ఆయా మాసాలలో విశేష కార్యక్రమాలు కార్తీక మాసంలో ఆధ్యాత్మిక వేద పండితులతో సప్తాహాలు అన్నదాన కార్యాక్రామాలు అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు,కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తకోటికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,

## భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

### నేరం చేసిన వారెవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**కోరుట్ల జులై 30 ప్రజాజ్యోతి ప్రతినిధిః**

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు తో పాటు, 2000 రూపాయల జరిమాన విధిస్తూ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి నారాయణ కీలక తీర్పును వెలువరించినట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు. నేరం చేసిన వారెవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని అన్నారు. ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని యెకిన్ పూర్ కు చెందిన ఎర్ర చంద్రయ్య అతని భార్య గంగరాజు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవారు. మద్యానికి బానిసైన చంద్రయ్య రోజు మద్యం సేవించి భార్య గంగరాజు, అతని కొడుకును వేధిస్తూ ఉండేవాడు. తేదీ 29-10-2022 రోజున ఇంట్లో ఎవరు లేని సమయంలో చంద్రయ్య మద్యం మత్తులో ఇంటి వద్ద ఉన్న గంగరాజుతో ఘర్షణ పడి ఆమెని చంపివేసి, ఆమె ఒంటి పై ఉన్న బంగారాన్ని తీసుకొని, ఆమెను ఒక మూటలో కట్టి యెకిన్ పూర్ గ్రామ శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్ లో పడి వేయడం జరిగింది. మృతురాలు కొడుకు సుధీర్ ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు హత్య చేసిన నిందితుడుడైన చంద్రయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా, సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి అదనపు సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ నిందితుడు అయిన ఎర్ర చంద్రయ్య పై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు, రూ.2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీ.పీ మల్లేశం, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ లు రాజశేకర్ రాజు, ప్రవీణ్ కుమార్, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ గణేష్, సిఎంఎస్ కానిస్టేబుల్స్ రాజు, కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## కాలనీలో మౌలిక వసతులు కరువు

### ు ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలు.

**జగిత్యాల టౌన్, జూలై 30,(ప్రజాజ్యోతి)ః**జగిత్యాల పట్టణంలోని హౌసింగ్





బోర్డు 9వ వార్డు కాలనీ లో మౌలిక వసతులు లేక కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో మట్టి రోడ్లు ఉండడంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అచ్చుబండ పోచమ్మకి వెళ్ళే దారిలో గుంతలతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు.కొద్ది రోజుల క్రితం టాటా మ్యాజిక్ వాహనం బురదలో చిక్కుకోగా, గురువారం రోజు ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తికి గాయాలు.సంబంధిత అధికారులు స్పందించి తమ కాలనీకి సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను చేపట్టాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## లంచం తీసుకుంటూ ఏసిబి కి చిక్కిన పంచాయతీరాజ్ ఏఈఈ అనిల్




**జగిత్యాల టౌన్,జులై30, ప్రజాజ్యోతి:**జగిత్యాల జిల్లా కేంద్రంలో లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు చిక్కిన పంచాయతీరాజ్ ఏఈఈ అనీల్ ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు 23 లక్షల బిల్లు కోసం 18 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిన అనిల్ కుమార్ కోరుట్ల కు చెందిన కాంట్రాక్టర్ వెంకటేశంతో 10 వేల రూపాయలకు ఒప్పందం చేసుకొని మొదటగా 3 వేల రూపాయలు తీసుకున్న ఏఈఈ అనిల్ మిగతా 7 వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కిన అనిల్ కుమార్.

## గంజాయి నిర్మూలనలో జిల్లా పోలీసుల అద్భుతమైన పనితీరు

### ుజిల్లాలో గంజాయి అక్రమ రవాణా, నిల్వ వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకుంటున్న జిల్లా పోలీసులు.

**జగిత్యాల క్రైమ్, జూలై 30,(ప్రజాజ్యోతి)ః**

జగిత్యాల జిల్లా పోలీసుల కృషికి గుర్తింపుగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య ఐపిఎస్ నగదు రివార్డు ప్రకటించి జిల్లా పోలీసులను అభినందించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీస్ చేపట్టిన చర్యలు, గంజాయి రవాణాదారులపై నిర్వహించిన ఆకస్మిక దాడులు, వారి అరెస్టులు మాదకద్రవ్యాల స్వాధీనం లో కఠిన చర్యలు తీసుకున్న జిల్లా పోలీసుల పనితీరును తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు ప్రకటించిన సందర్భంగా బుధవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు సిబ్బందికి అట్టి నగదు రివార్డును అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనలో కీలక పాత్ర పోషించి వాటి రవాణాను నిల్వ




వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకున్న అధికారులకు సిబ్బంది ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ఇంకా కఠినంగా వ్యవహరిస్తూ రానున్న రోజుల్లో గంజాయిని పూర్తి పూర్తిస్థాయిలో నిర్మూలిస్తూ గాంజా రహిత జిల్లాగా మార్చుడానికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి కృషి చేయాలని కోరారు.

## గత ఆరు నెలల పోలీస్ పని తీరుపై జిల్లా ఎస్పీ సమీక్ష

### ుపెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

### ుహాఫ్ ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, జూలై 30,(ప్రజాజ్యోతి)ః**



జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బుధవారం రోజు ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షించిన ఎస్పి , గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చేధనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు.రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు చేయాలివచ్చె నెలలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు.రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సమాచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయంలో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాలు పై నిఘా ఉంచాలి.జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చుడానికి పోలీసు అధికారుల సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పీ డి స్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

